1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

వార్డు సమస్యలు పరిష్కరించాలి

- కౌన్సిలర్ ఇంటిముందు సీపీఐ(ఎం) ఆందోళన



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణం 5వ వార్డ్ నాగసాలలో స్థానిక సమస్యలు పరిష్కరించాలంటూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ నవనీత కొండల్ ఇంటి ముందు వార్డు ప్రజలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పి జగన్ మాట్లాడుతూ వార్డులో స్థానిక సమస్యలు సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రస్తుతం ఉన్న రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు వార్డు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా టౌన్ కు దగ్గరలో ఉన్న వార్డు డ్రైనేజీ వ్యవస్థ సిస్టం కరెక్టు లేక ప్రజలు ఎన్నో విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మిషన్ భగీరథ సిస్టం పారదర్శకంగా లేక మంచినీటి కోసం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా తక్షణమే అటువంటి సమస్యలు పరిష్కరించాలని ఆయన మాట్లాడారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇందిరమ్మ ఇండ్లు, పంట రుణమాఫీ రైతు భరోసా, పుంగిలేని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా వర్తింపజేయాలన్నారు.అనంతరం వార్డు కౌన్సిలర్ నవనీత కొండల్‌కి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) వార్డు కార్యకర్తలు, మహిళలు, యువకులుపి సుందరమ్మ,సాయిలు,నర్సింలు,శ్యాంసుందర్, నాగయ్య గణేష్, శంకరయ్య, బాలమ్మ,సరస్వతి,కళ్యాణి, బంగారు శాంతమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

బెట్టింగ్ యాప్‌లతో జాగ్రత్త : ఎస్సై

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాల యువత సులభ డబ్బుల కోసం అలవాటు పడి బెట్టింగులకు పాల్పడకూడదని, బెట్టింగ్ యాప్‌లతో జాగ్రత్తగా ఉండాలని బాలానగర్ ఎస్సై లెనిన్ సోమవారం అన్నారు. గతంలో యువత ఆన్లైన్ బెట్టింగ్‌లో పాల్గొని.. డబ్బులు పోగొట్టుకొని ఇంట్లో పరువు పోతుందన్నారు. మనస్థాపం చెంది ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహిం చాలన్నారు. రాత్రి వేళలో వారి యొక్క ఫోన్ పై నిఘా పెట్టాలన్నారు.తమ పిల్లలు డబ్బులు అడిగితే ఇవ్వకూ దదన్నారు.డబ్బు ఎందుకు అవసరమో..వివరాలు అడిగి తెలుసు కోవాలన్నారు.యువత ఫోన్లలో బెట్టింగ్ యాప్‌లు ఉంటే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్సై మీడియాకు వివరించారు

ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ- జడ్చర్ల



ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ చేసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సోమవారం జడ్చర్ల పట్టణంలో ఉన్న మసిద్‌ల కు మాజీ మంత్రి వర్యులు లక్ష్మారెడ్డి గారి తరపున ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ లో ఉపవాసం సందర్భంగా పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఆల్మస్, మొహమ్మద్ ఇమ్రాన్, అస్లాం మస్జిద్ జామియా అక్సా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధుల సమస్యలను పరిష్కరించాలి

- సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



వృద్ధుల సమస్యలను పరిష్కరించాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు జగపతిరావు, నస్కంటి నాగభూషణం లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి విన్నవించుకున్నారు.సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వారు జిల్లా కలెక్టర్ కు విన్నతీ పత్రాన్ని సమర్పించి మాట్లాడారు.పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి వృద్ధులు రావా లంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వృద్ధుల కోసం పట్టణంలో ఎక్కడో ఒకచోట అందుబాటులో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని,వృద్ధుల సమస్యలపై ఆర్డీవో ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకోసారి జరిగే ట్రిబ్యునల్ సమావేశం నిర్వహించడంలేదని,ఆర్డీవో కార్యాలయం వద్ద వృద్ధులు కూర్చో వడానికి కుర్చీలు,మంచినీటి సౌకర్యం కూడా లేదని,ఏర్పాటు చేయిం చాలన్నారు.కార్యక్రమంలో అక్కినేని నారాయణరావు, రాజసింహుడు, బుచ్చన్న,మనోహర్ రావు,జి.నాగభూషణం, కోటేశ్వర రెడ్డి, సత్యనారాయణ, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-మహబూబ్ నగర్



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, తమ భద్రతను,ఇతరుల ప్రాణా లను రక్షించుకోవాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు, మహబూబ్ నగర్ టౌన్‌లో ట్రాఫిక్ పోలీసులు సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి నేతృత్వంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, 2వ తరగతి కోర్టులో హాజరు పరుచగా. ప్రత్యేక జుడిసిఎల్ మెజిస్ట్రేట్ ఆర్ శశిధర్ కేసును పరిశీలించారు.నలుగురికి ?1000/-,ఇద్దరికి 1500/-,ఒకరికి 2000/- చొప్పున నగదు జరిమానా విధించారు. మరొకరికి 3 రోజుల జైలు శిక్ష విధించి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి వెల్లడించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, తమ భద్రతను, ప్రాణాలను రక్షించుకోవాలని కోరారు.

ఉడిత్యాలలో వడగండ్ల వర్షం

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో సోమవారం సాయంత్రం వడగండ్ల వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో వడగండ్లతో ఒక మోస్తరు వర్షం పడినట్లు రైతులు తెలిపారు. మండల పరిధిలోని సూరారం ఒడిత్యాల వీరన్న పల్లి, గుండేడ్ పలు ప్రాం తాలలో వర్షం పడింది. కొంతమంది రైతులకు నష్టం జరిగినప్పటికీ మరి కొంతమంది రైతులకు వరికి నీరు సరిపోకపోవడంతో కాస్త జీవనం పోసినట్లు అయిందని రైతులు తెలిపారు. పశువులకు పచ్చిమిర, మొక్కజొన్న ,తదితర పంటలకు ఈ వర్షం కారణంగా మేలు జరిగినట్లు రైతన్నలు తెలిపారు.

న్యాయవాది ఇజ్రాయెల్ హత్య కు కారకులను కఠినంగా శిక్షించాలి: ఐఏఎల్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం న్యాయవాది ఇజ్రాయిల్ దారుణంగా హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బి పరమేశ్ గౌడ్, బిఆర్ విల్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.న్యాయవాదులపై దాడులు రోజు రోజు కు పెరిగి పోతున్న న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చెయ్యడంలో పాలకులు ఎందుకు అలసత్వం వహిస్తున్నరని ప్రశ్నించారు. న్యాయవాదుల రక్షణ చట్టం ఇప్పటికైనా అమలు చేసి న్యాయవాదలపై జరుగుతున్న దాడులను తక్షణం నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాది ఇజ్రాయిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఉపాధి కూలీలకు 100శాతం పనులు కల్పించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ- మహబూబ్ నగర్ డెస్క్

నవాబ్ పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గ్రామాల్లోని మౌలిక వసతులు, తాగునీటి సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ వన నర్సరీలలో వంద శాతం మొక్కలు పెంచేందుకు సరైన సమయంలో నీటిని అందించాలని సూచించారు. ఉపాధి హామీలో భాగంగా కూలీల 100 శాతం పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేయాలన్నారు.టాక్స్ కలెక్షన్స్ ఎల్ఆర్ఎస్ కట్టుకునేందుకు 25శాతం రాయితీపై అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎల్ 1 లిస్టు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు.తదితర అంశాలపై పలు సలహాలు సూచనలు చేశారు.గ్రామలలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ బద్రునాయక్, ఏపీవో జ్యోతి, ఈసీ నర్సింహ చారి, క్షేత్రస్థాయి అధికారులు జైపాల్‌రెడ్డి, విక్రమ్, శివ, ముజీబ్ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ- హన్వాడ

మండలంలోని గ్రామాలల్లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్ అన్నారు.సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. హన్వాడ అంబేద్కర్ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి ఈ ధర్నా చేశారు. ఈధర్నా మండల కార్యదర్శి ఏ లక్ష్మయ్య అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ మాట్లాడుతూ మండలంలో గ్రామాలల్లో సమస్యలపై సీపీఐ(ఎం) నాయకులు మునిమోక్షం మాదారం, యారోన్పల్లి, అమ్మాపూర్ ,అమ్మటోనిపల్లి,కొండగట్టుపల్లి ,తిరుమలగిరి, టంకర గ్రామాలలో సర్వేలు చేశారన్నారు. ఈ సందర్భంగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ప్రధానంగా ఎండాకాలంలో రైతులు వేసిన వారి పంట పై గ్రామాలల్లో 30 ఎకరాలలో పంట ఎండిపోయాయన్నారు.ఎండిపోయిన వరి పంటలకు ఎకరానికి 25 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించా లన్నారు. అధికారులు గ్రామాలకు వెళ్లి సర్వే చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఆరు వాగ్దానాలు అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. వాటిని అమలుచేయాలన్నారు. గ్రామాలల్లో ఇంతవరకు రుణమాఫీ రెండు లక్షల వరకు రాష్ట్రంలో ఇంకా 40 శాతం మందికి రాలేదన్నారు. మూడు ఎకరాల పైబడిన రైతులకు పంట నష్టపరిహారం రాలేదన్నారు. ధరణి లోపల వల్ల రైతుల భూములన్ని ఇందులో నమోదు కాలేదని లోపాలు సరిచేసి రైతులు సాగు చేసుకుంటున్నా భూములను పాస్‌బుక్ లో ఎక్కించాలని డిమాండ్ చేశారు.వానకాలంలో రైతు భరోసా ప్రభుత్వం ఇంతవరకు జమ చేయలేదన్నారు. తక్షణమే ఎకరకు 7500 చొప్పున ప్రభుత్వం జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచి ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. ఇంత వరకు మండలంలో ఎక్కడ అమలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కిందన ఇవ్వాల్సిన ఇండ్లను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.మండలంలో సీపీఐ(ఎం) సర్వే చేశారు.తిరుమలగిరి, టంకర మునిమోక్షం గ్రామాలల్లో సీసీ రోడ్లు లేవు. సీసీరోడ్లకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టంకర గ్రామంలో పశు వైద్యశాల నుండి దళితుల స్మశాన వాటిక వరకు రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు వస్తున్నారు కానీ సమస్యలు పరిష్కరించడం లేదని వెంటనే స్మశాన వాటికకు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు యారంపల్లి గ్రామంలో వడ్డెర కులస్తులకు ఎమ్మెల్యే నిధులనుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కిష్టనాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. తహసీల్దార్ స్పందించి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు వచ్చినవి గ్రామాలల్లో పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చామన్నారు.మిగతా సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. బుద్దిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు బాలకిష్టయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొని ధర్నాకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏ .లక్ష్మయ్య నాయకులు రమణయ్య,టీ. రాములు, శ్రీకాంత్ ,వెంకటమ్మ, బాలయ్య పాల్గొన్నారు.

ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రజావాణి లో వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 125 దరఖాస్తులను స్వీకరించారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ తాగునీరు,విద్యుత్ సరఫరా ఇబ్బంది లేకుండా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలన్నారు. రెండు రోజులుగా జిల్లాలో వర్షాలు,వడగళ్ళ కారణంగా మహబూబ్ నగర్ రూరల్,హన్వాడ,మూసా పేట,భూత్పూర్ మండలం లలో పంట నష్టం సంబంధించి ప్రాథమిక నివేదిక అందించినట్లు తెలిపారు.మండలం లో ఎంపిక చేసిన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం పనులు నెలాఖరు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు,అర్.డి.ఓ నవీన్,జడ్.పి.సిఈఓ వెంకట రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

మహబూబ్‌నగర్ డెస్క్ : నవాబ్‌పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు హాజరు అయ్యారు ఫిర్యాదు అందింది అని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసులు గాయత్రి ఎంపీఓ బద్రు నాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ఏపీఎం జీవరత్నం ఏపీఓ జ్యోతి వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ విద్యుత్ ఏఈ సంతోష్ వైద్య అధికారులు పంచాయతీ రాజ్ శాఖ ఆబ్కారీ శాఖ పోలీసు శాఖ అటవీ శాఖ శిశు సంక్షేమ శాఖ విద్యా శాఖ సంబంధించిన అధికారులు హాజరయ్యారు.



క్షయ వ్యాధి నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలి:కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణ, రోగులకు చికిత్స అందించడం లో అన్ని సూచికల్లో జిల్లా మొదటి స్థానం లో ఉందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో ప్రపంచం క్షయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో టి.బి రోగులకు అందించిన సేవలకు గాను రాష్ట్ర టి.బి. నియంత్రణ విభాగం నుండి జిల్లాకు మొదటి స్థానంలో నిలిచిన ందుకు కలెక్టర్ జిల్లా టి.బి.నియంత్రణ అధికారి ,వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు జిల్లాలో గత సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 2087 మంది టి.బి.లక్షణాలు ఉన్న రోగులను గుర్తించి 1218 రోగులకు చికిత్స అందించి టి.బి వ్యాధి నయం చేసినట్లు తెలిపారు అదే విధంగా 1767 మంది వ్యాధి లక్షణాలున్న రోగులకు వెయ్యి రూపాయలు చొప్పున ఆరు నెలల పాటు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు టి.బి. నియ oత్రణ కు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం లో బాగ ంగా జిల్లాలో 2024 డిసెంబర్ 7 నుంచి మార్చి 24 వరకు రెండు మొబైల్ వ్యాన్ ల ద్వారా టి.బి లక్షణాలు ఉన్న.రోగులకు గ్రామ పంచాయతీ, సబ్ సెంటర్ స్థాయిలో తెమడ పరీక్షలు నిర్వహించి వారికి చికిత్స అందించి నట్లు తెలిపారు.అరెజన్ ఫార్మాసిటికల్ కంపెనీ లిమిటెడ్ సి ఎస్ ఆర్ కింద 1650 మంది టీబీ రోగులకు పోషకాహార బాస్కెట్ లను టి.బి.రోజులకు నెలనెలా అందించడం జరుగుతున్నట్లు తెలిపారు.టి.బి పరీక్షలు నిర్వహించేందుకు డిఎఫ్ఎంటి నిధుల ద్వారా పోర్టబుల్ ఎక్స్ రే కు జిల్లా కలెక్టర్ 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టి.బి.నియంత్రణ కు పాటు పడతానని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ ఆదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె కృష్ణ జిల్లా టి.బి నియంత్రణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పేరుకుపోయిన బురద

- వాటర్ పుల్ • కష్టంగా సహాయక చర్యలు ?

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి శివశంకర్ లోతేటిని నియ మించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిఎస్‌ను ఆదేశించారు. ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని సీఎస్ కు పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల పురోగతిపై ముఖ్యమంత్రికి అధికారులు రెస్క్యూ టీం వివరించారు. మిగతా కార్మికులను వెతకడంతో పాటు సొరంగం పనులు సరిత గతిన పూర్తి చేయా ల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అనంతరం అధికారులు మాట్లా డుతూ అమ్రాబాద్‌లోని శ్రీశైలం ఎడుమ గట్టు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ చిక్కుకున్న ఆ ఏడుగురి ఆచూకి కనిపెట్టడం కష్టమేనా అనే అనుమానాలుయని వ్యక్తమవుతున్నాయన్నారు. డీ-1,డీ-2టన్నెల్ ప్రదేశాల్లో విపరీతమైన నీరు,బురద పేరుకుపోవడంతో సహాయక చర్యలు కష్టంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. నీరు, బురద అధికంగా ఉన్నచోట సహాయక చర్యలు నిలిపివేసినట్టు సమాచారం.24 గంటల పాటు కేంద్ర,రాష్ట్ర సహాయక బృందాలు అవిశ్రాంతంగా సహాయక చర్యలు చేపడుతున్నారు.

టైర్లు కాల్చిన పొగతో అనారోగ్యానికి గురవుతున్నాం : గ్రామస్తులు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



నవాబ్‌పేట మండల పరిధిలోని, తీగలపల్లి, కాకర్లపాడు గ్రామాల మధ్య, మెలోడ్య తాండా సమీపంలో ఉన్న పొలం లో టైర్లు కాల్చి ఏదో రసాయనాలు తయారు చేసే ఫ్యాక్టరీలో వచ్చే పొగ పీల్చడంతో తమ కు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని రైతులు అన్నారు.గతంలో తీగలపల్లి, మెలోడ్య తాండా, కాకర్లపాడు గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదన్నారు. టైర్ల ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం లేదని చుట్టుపక్కల రైతులు అంటున్నారు. ఇకనైనా సంబంధించిన అధికారులుపై చర్యలు తీసుకోవాలన్నారు.ఆందోళన చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

వడగండ్ల బాధిత కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం.బాల్ నరసింహ

నవతెలంగాణ-మహబూబ్ నగర్

అకాలంగా కురిసిన వడగండ్ల వర్షానికి చేతికొచ్చిన మామిడి,వరి, మొక్కజొన్న లాంటి పంటలు మహబూబ్ నగర్ జిల్లాలో దాదాపు 2000 ఎకరాలకు పైగా భారీగా పంటలు నేలమట్టమైనాయని బాధిత కుటుంబాలకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం ప్రభుత్వం తక్షణమే అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం.బాల్ నరసింహ డిమాండ్ చేశారు.సోమవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మహబూబ్ నగర్ జిల్లా సమితి సమావేశం పి.సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:-అకాల వర్షం రైతులకు కడగండ్లు మిగిల్చిందని రైతన్న చెమటలతో నెలల తరబడి తడిచిన పొలంలో కురిసిన వడగండ్ల వర్షం అన్నదాతలకు కన్నీటి దారా లను మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 11 వేల ఎకరాల్లో వడగండ్ల వర్షానికి నష్టం జరిగిందని అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వ విధ్య ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. .ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, మాజీ జిల్లా కార్యదర్శి పరమేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులు అల్వాల్ రెడ్డి,పి. సురేష్,డి.రాము, సమితి సభ్యులు శంకర్ నాయక్,బాగీ కృష్ణ యాదవ్, సత్యనారాయణ రెడ్డి,చాంద్ పాషా,కొండికంటి పద్మావతి పాల్గొన్నారు.



ఆకాశానికి నిచ్చెన వేద్దాం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గంలోని మహిళలకు గృహిణులకు మహబూబ్ నగర్ ఫస్ట్ - నవరత్నాలు కార్యాలయం శిక్షణా కేంద్రం లో సోమవారం బ్యూటీషన్, కంప్యూటర్ ,ఫ్యాషన్ డిజైనింగ్ లలో ఉచితంగా శిక్షణను అందిస్తున్నారు. నవరత్నాలు శిక్షణా కేంద్రం లో వివిధ కోర్సుల యందు 240 మంది శిక్షణ పొందుతున్నారు. బ్యూటీషన్ కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు సంబం ధించిన మెటీరియల్స్ ను ఈరోజు ఎమ్మెల్యే శిక్షణార్థులకు నవరత్నాలు శిక్షణా కేంద్రం లో అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ మురళీమోహన్, శ్రీరామ జయరామ ఇంజనీరింగ్ కంపెనీ యజమాని బెక్కెరి రామిరెడ్డి,మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, , నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, ఇంచార్జీ నిజలింగప్ప పాల్గొన్నారు.

ఆకాశానికి నిచ్చెన వేద్దాం

:..ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడానికి ఆకాశానికి నిచ్చెన వేద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. పట్టణం లోని ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలను దేశ్ పాండే ఫౌండేషన్ బృందంతో కలిసి సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారు చెప్పినట్లుగ కలలు కందం కలలో సాధిద్దాం మాదిరిగా మన ఆలోచనలు ఉండాలని ఆయన చెప్పారు. పట్టణం లో ఉన్న రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ గా తెలంగాణ రాష్ట్రం లోని డిగ్రీ కళాశాల లో ప్రథమ స్థానంలో నిలపాలన్నదే తన ఆశయం అని ఆయన చెప్పారు. చివరి సంవత్సరం డిగ్రీ చదువుతున్న 500 విద్యార్థులకు మందికి దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రీజనింగ్, ఇంగ్లీష్ మరియు కంప్యూటర్ లలో శిక్షణ ఇస్తారని, వారు డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఏదేని సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దేశ్ పాండే ఫౌండేషన్ వారి శిక్షణ మీకు ఉపయోగపడుతుంది అని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాదని, ఎందులోను తగ్గరని, వారిలో ఎంతో శక్తి దాగి ఉందని ఆయన చెప్పారు. మీకు కావల్సిన అన్ని వసతులు సౌకర్యాలు నేను కల్పిస్తానని, మీకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ లో జరిగే మొదటి బ్యాచ్ ను పైలెట్ బ్యాచ్ గా ఎంచుకోవాలని దేశ్ పాండే ఫౌండేషన్ ప్రతినిధులను తాను కోరానని దానికి వారు ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. బాహ్య పరిజ్ఞానం లేకపోతే పోటీ ప్రపంచంలో వెనకబడి పోతామని అందుకే దిన పత్రికలను ప్రతిఒక్కరూ విధిగా చదువాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఒక రోజు జాతీయ సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, దేశ్ పాండే ఫౌండేషన్ బృందం ప్రవీణ్ ముత్యాల, శేఖర్, విశ్రాంత ప్రిన్సిపాల్ మురళీమోహన్, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, గుండా మనోహర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL 1st ADDL. DISTRICT JUDGE AT: MAHABUBNAGAR.
I.A. No. 96 of 2025
IN
MVO.P.No.156 of 2006

Between:
Mohammed Yousuf,(Died perL.R)
Mohammed Skinder S/o Late. Mohammed Sadiq
Auto Driver R/o H.No.5-9-15/3/1, Old Palamor, Mahabubnagar.
....Petitioner/ Proposed L.R.

AND

K. Nagalaxmamma and another.
.......Respondents

NOTICE

Take notice that the above named Petitioner / Proposed L.R. has filed the above case to bring him as sole legal hier for the death of his brother Mohd. Yousuf who died on 10-08-2022 due to ill health leaving behind the petitioner as sole legal heir to claim the compensation amount pertains to the deceased injured claimant Mohd. Yousuf who is injured person in the above said case, now who is no more. If any body has got any objection may appear in person or through an Advocate on 22-04-2025 at 10:30 a,m before the hon'ble 1st Addl. Dist. Judge, Mahabubnagar and file any objections, otherwise the case will be decide as per the materials available on record on merits.

// By the order of this Hon'ble Court //

V.Bhasker,
B.Com, LL.B.,
Advocate,
Mahabubnagar.

ఏప్రిల్ 1 నుంచి సన్న బియ్యం పంపిణీ

- అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులందరికీ ఏప్రిల్ 1 నుంచి నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా అంశంపై సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రేషన్ డీలర్లు, పౌరసరఫరాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి రేషన్ దుకాణాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు బియ్యం పంపిణీ చేయవద్దని స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. ఇదివరకే రేషన్ డీలర్ల వద్ద ఉన్న దొడ్డు బియ్యం స్టాకును తమ వద్ద ఉంచుకోవాలని, దానికి సంబంధించి తదుపరి సూచనలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా, ఎమ్ఎల్ఎస్ పాయింట్ నుంచి డీలర్ల సమక్షంలో మాత్రమే బియ్యం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డీఎం.జగన్, డీటీలు, రేషన్ డీలర్ల సంఘం నాయకులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

మహిళా హక్కుల రక్షణకు ప్రత్యేక చట్టాలు చేయాలి

నవతెలంగాణ-వీపనగండ్ల



మహిళా హక్కుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల డిమాండ్ చేశారు. వీపనగండ్ల మండల కేంద్రంలో సోమవారం ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయింపులో వివక్ష చూపాయన్నారు. మహిళలపై దాడులు అత్యాచారాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత మహిళ ప్రజాతంత్ర సంఘం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గ్రామ అధ్యక్ష కార్యదర్శులు అరుణమ్మ, మంజుల, మహిళలు పాల్గొన్నారు.

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ-వనపర్తి

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు జి.వెంకటేశ్వర్లు, యాదయ్యతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 47 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఇండస్ట్రీస్ విభాగం జనరల్ మేనేజర్ జ్యోతి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ కు సంబంధించి ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు ఏమైనా పెండింగ్లో ఉంటే పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. డీఐపీసీలో భాగంగా టీ ప్రైడ్ స్కీమ్ కింద ఎస్సీ 6, ఎస్టీ 6, పీహెచ్‌సీలకు సంబంధించిన 1 ఇన్సెంటివ్స్ కలెక్టర్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం కోసం పోరుబాట

- పట్టా భూములు చెరువు నీటిలో మునక
- 25 ఏండ్లుగా పరిహారం కోసం ఎదురుచూపు
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

ప్రతి ఏటా రెండు పంటలు పండే పట్టా భూములు చెరువు నీటిలో మునకకు గురయ్యాయి. దీంతో దాదాపు వంద మంది రైతులు భూములు పంటలు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పరిహారం కోసం 25 ఏండ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించు కుంటున్నా ఫలితం లేక పోవడంతో వారు పోరుకు సిద్ధమౌతున్నారు.



నీట మునిగిన భూములను సీపీఎం బృందానికి చూపుతున్న రైతులు

నవతెలంగాణ-వీపనగండ్ల

ఉమ్మడి మండలంలోని పెద్దదగడ, దగడపల్లి గ్రామానికి చెందిన దాదాపు 100 మంది రైతులకు చెందిన (సర్వే నెంబర్లు 341,343, 322, 339 324,348)లో 132 ఎకరాల 20 గుంటల పట్టా భూమి నల్లచెరువు నీటి మునకకు గురై 25 ఏండ్లుగా పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. 25 సంవత్సరాల క్రితం జూరాల ప్రాజెక్టు నీరు రాకముందు పెద్ద దగడ నల్ల చెరువులో 4ఎకరాల వరకు శిఖం భూమి ఉండేది. జూరాల కాలువ ద్వారా వచ్చే నీరు నల్ల చెరువులోకి చేరడంతో నాలుగు ఎకరాల్లో శిఖం భూమిలో నీరు నిండి అదనంగా సమీపంలోని పట్టా భూముల్లోకి చేరడంతో దాదాపు 132 ఎకరాల సాగు భూమి నీట మునిగాయి. దీంతో ఏటారెండు పంటలు సాగయ్యే భూమి నిట మునగడంతో పెద్దదగడ, దగడపల్లి గ్రామానికి చెందిన దాదాపు 100 మంది రైతులు పంటలు సాగు చేసుకోలేకపోతున్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్‌కాకతీయ పథకం ద్వారా నల్ల చెరువు పూడికతీత పనులు, చెరువు కట్ట మరమ్మతు చేసి, అలుగు ఎత్తు రెండు ఫీట్లపైగా పెంచడంతో పాటు 2021 నుంచి గోపాల్దిన్నె రిజర్వాయర్ నుండి ప్రధాన కాలువ ద్వారా దగడపల్లి గ్రామంలో ఉన్న సబ్ మైనర్ కాలువల ద్వారా సాగునీరు చెరువులోకి రావడంతో ఏడాదిలో పది నెలల పాటు చెరువులో నీరు ఉండడంతో 100 మంది రైతుల భూములు పూర్తిగా నీట మునిగి పంటలు



ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న బాధిత రైతులు

పండించుకోవడానికి వీలు లేకుండా పోవడంతో తమకు పరిహా రం చెల్లించాలంటూ అధికారులు, ప్రజాప్రతినిధుల చు ట్టూ తిరిగినా ఫలితం లేక పోయింది. బాధిత రైతులు అప్పట్టి ప్రభుత్వంలో ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం ఇప్పించాలని కోరగా ఈ చెరువు చిన్న నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్నందువల్ల పరిహారం తక్కువగా వస్తుందని, ఈ చెరువును భారీ నీటి పారుదల శాఖ పరిధిలోకి తీసుకు వస్తే అప్పుడు పరిహారం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని నచ్చ జెప్పినట్లు బాధిత రైతులు తెలిపారు.

పరిహారం కోసం గతంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా అధికారులు చెరువును సర్వే చేసి శిఖం భూమి ఎంత, పట్టా భూమి ఎంత ఉందని రైతుల పట్టా భూములు హద్దులు ఏర్పాటు చేసితర్వాత పట్టించుకో లేదన్నారు. పరిహారం కోసం దాదాపు 25 సంవత్సరాలు గా అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్న విస్తున్నా ఫలితం లేదన్నారు. ఇటీవల ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వగా సంబంధిత శాఖ అధికారులను పంపి చెరువు నీటి మునుముకకు గురైన రైతుల వివరాలు సేకరించి న్యాయం చేస్తామన్నారన్నారు. కానీ ఇప్పటి వరకు అధికారులెవ్వరూ రాలేదని, పరిహారం కోసం తమకు పోరు బాట తప్పేలా లేదంటున్నారు.

వలసలే దిక్కు

తమ భూములు నీట మునగక ముందు ప్రతి సంవత్సరం సాగుచేసిన పంటలకు పెట్టుబడులు పోను ఎకరాకు రూ.50 వేలు మిగిలేవని బాధిత రైతులు తెలిపారు. ఉన్న ఎకరా అరెకరం భూమి కూడా చెరువు నీటిలో మునగడంతో పంటలు లేక పొట్ట కూటి కోసం వలసలు పోతున్నామని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఇటీవల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో దగడపల్లి గ్రామం లో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే చేపట్టగా బాధిత రైతులు వారి ఎదుట తమ ఆవేదనవ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఎకరాకు రూ. 30 లక్షలు చెల్లించాలని సీపీఎం నాయకు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర పర్యా టక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ స్పందించి పరిహారం ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఏది ఏమైనా మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత గ్రామ రైతులు పోరుబాట పట్టక ముందే వారికి పరిహారం అందేలాకృషి చేస్తారా లేదా వేచి చూడాల్సిందేనని మం డల రైతులు అంటున్నారు.

మూడు ఎకరాలు మునిగింది



నల్ల చెరువులో జూరాల సాగునీరు రాకముందు పంటలు వేసుకునే వాళ్లం. ఉమ్మడి కుటుంబానికి సంబంధించిన మూడు ఎకరాల భూమి నీట మునిగి పోయింది. 25 సంవత్సరాలుగా పంట వేసుకోవడానికి నోచుకోవడం లేదు.

-రాధయ్య శెట్టి, దగడపల్లి గ్రామం


ఎకరాకు రూ.30 లక్షలు ఇవ్వాలి



పెద్దదగడ నల్ల చెరువులో నీట మునిగిన ఇరు గ్రామాల రైతుల భూములను అధికారులు పరిశీలించి సర్వే చేసి, నష్టపో యిన రైతులకు ఎకరాకు రూ.30 లక్షలు చెల్లించాలి. ప్రభుత్వం పరిహారం చెల్లించే వరకు రైతుల పోరాటానికి మద్దతిస్తాం

- వెంకటేష్, సీపీఎం మండల కార్యదర్శి

ఉన్న ఎకరా మునిగింది



ఉన్న 1 ఎకరా భూమి 25 సంవత్స రాలుగా మునిగి పంట సాగు చేసుకోలేక పోతున్నా. గతంలో ఖరీఫ్ కొర్రలు, రబీలో సీజన్లో జొన్నలు సాగు చేసేవాళ్ళు. పరిహారం ఇవ్వాలని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాం పరిహారం అందలేదు

-కురుమయ్య, దగడపల్లి

200 రోజుల పని దినాలు కల్పించాలి

- తె.వ్య.కా.స.జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



కూలీలతో మాట్లాడుతున్న మేకల ఆంజనేయులు

నవతెలంగాణ-వీపనగండ్ల

ఉపాధి హామీ పథకంలో కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని రంగవరం గ్రామంలో ఉపాధి హామీ పని చేసే కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు రోజు కూలి రూ.600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు, కూలీలు 3 వారాల పాటు పని చేసినా నేటికీ ప్లే సిప్పు ఇవ్వలేదని, కూలి డబ్బులు ఖాతాలో జమ కాలేదన్నారు. పనిచేసే ప్రదేశంలో కూలీలకు టెంటు వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయలేదన్నారు. ఉపాధి కూలీల సమస్యలు జిల్లా అధికారులు పరిష్కరించి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు కోత విధిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూలీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కరిస్తాం

నవతెలంగాణ -పాన్‌గల్

మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని స్పెషల్ అధికారి రఘు కుమార్ అన్నారు. తెల్లరాళ్లపల్లి తండా గ్రామపంచాయతీలో సోమవారం రోజు గ్రామపంచాయతీ కార్యదర్శి కురుమన్న ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను, పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు, గ్రామపంచాయతీలో గతంలో చేసిన పనులు, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్రామసభలో తీర్మానం చేయాలని గ్రామస్తులు, మహిళా సంఘం నాయకులు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం.బాలయ్య నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి రవికుమార్ మాట్లాడుతూ గ్రామ సమస్యలు, పెండింగ్ వేతనాలు, కూలి డబ్బులు తదితర సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సోమ్లా నాయక్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బిలియా, అంగన్‌వాడి కార్యకర్తలు, మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏదులలో కనీస సౌకర్యాలు కల్పించండి

- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ యుగంధర్ గౌడ్



నవతెలంగాణ- వనపర్తి

ఏదుల మండలంలో కనీస సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏదుల మండల కేంద్రంలో ఆయన మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మశన్న ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని, రాజాపూర్ మరియు మాచుపల్లి నుండి ఏదుల మండల కేంద్రానికి బీటీ రోడ్డు సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యలు ఉన్నాయని మాజీ సర్పంచ్, గ్రామస్తులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎర్రగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు గువ్వల హనుమంతు, ప్రధాన కార్యదర్శి జానకిరాం, పరశురాం, జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వి.వి.గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట పట్టణ అధ్యక్షుడు అంజన్న యాదవ్, శ్రీరంగపురం అధ్యక్షుడు నాగరాజు, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ మార్పు కోసం యువత కృషి చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్

నవతెలంగాణ- పాన్‌గల్

సమాజ మార్పు కోసం యువత కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ అన్నారు. మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో ఆదివారం రాత్రి సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్ చిన్న వయసులోనే ఉరికంబానికి ఎక్కి అమరులయ్యారన్నారు. భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత సమాజ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందాయన్నారు. బీజేపీ అధికారంలోకి రాకముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. దేశ సంపద కొంతమంది చేతుల్లో ఉందని, కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ ప్రజలపై బారాలు మోపుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై రానున్న రోజుల్లో చేపట్టే ఆందోళన పోరాటాల్లో యువత, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జబ్బర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా విద్యతోపాటు సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. భగత్ సింగ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుంటి వెంకటస్వామి, భగత్, వెంకటయ్య, ఆంజనేయులు, ఖాజా, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



వర్ధంతి సభలో మట్లాడుతున్న సాగర్

నేడు మామిడి కొనుగోలు, అమ్మకందారుల సమావేశం

నవతెలంగాణ -వీపనగండ్ల

మామిడి క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్లో మామిడి కాయల అమ్మకం దార్ల, కొనుగోలు దార్ల సమావేశం నిర్వ హించనున్నట్లు మండల ఉద్యాన శాఖ అధికారి కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమా వేశంలో విదేశాలకు మా మిడి ఎగుమతులపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని రైతు లందరూ హాజరుకావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కోఆర్డినేటర్ రవికుమార్ సెల్ నెం.9059008902 ను సంప్రదించాలన్నారు.

భగత్ సింగ్ త్యాగం యువతకు మార్గదర్శకం

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.కృష్ణయ్య

నవతెలంగాణ -వీపనగండ్ల

భగత్ సింగ్ త్యాగం విద్యార్థులు, యువతకు మార్గదర్శకమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.కృష్ణయ్య , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది అన్నారు. మండల పరిధిలోని బొల్లారం, గోవర్ధనగిరి గ్రామాల్లో ఆదివారం రాత్రి సీపీఎం గ్రామ కమిటీల ఆధ్వర్యంలో, వీపనగండ్ల బీసీ హాస్టల్లో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి వారు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర కోసం భగత్ సింగ్ చిన్న వయసులోనే ఉరికంబానికి ఎక్కారన్నారు. భగత్ సింగ్ అడుగుజాడల్లోనే రాజ్‌గురు, సుక్‌దేవులు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి అమరులయ్యారన్నారు. భగత్ సింగ్, రాజు గురు , సుకుదేవ్ వారి త్యాగాలను విద్యార్థి యువత పూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బొల్లారం గ్రామంలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, జిల్లా నాయకులు రాణి, చిట్టెమ్మ, మండల నాయకులు బాలగౌడ్, వీ.కృష్ణయ్య, నాగరాజు, మహబూబ్ పాషా , రవి ప్రసాద్ , బొల్లారం గ్రామ నాయకులు వెంకటస్వామి, తిరుపతయ్య, రామకృష్ణ, కే.కురుమయ్య, నవీన్, సురేష్, గోవర్ధనగిరి గ్రామ నాయకులు వెంకటస్వామి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ, రంగస్వామి, మండల నాయకులు నవీన్, బీసీ హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తాగు, సాగునీరందించని ప్రభుత్వం

- మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ -మదనాపురం

తమది ప్రజా పాలన అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తాగు, సాగునీరు అందించలేక పోయిందని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. సోమవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలసి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కురుమూర్తి రాయ ఎత్తిపోతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నియోజకవర్గ రైతుల పంట పొలాలకు సాగునీరు అందిస్తామని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి భీమా పేస్ 2 కాలువల ద్వారా మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిని తీసుకెళ్తుంటే చూస్తూ ఊరుకోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. కొత్తపల్లి లిఫ్ట్ ద్వారా నాలుగు గ్రామాల ఆయకట్టు పంటలకు నెల రోజులుగా నీరును అందిస్తేనే పంటలు బాగా పండుతాయన్నారు. ప్రస్తుతం వాగులో నీళ్లు లేక అరకొరగా అందిస్తున్నారని ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే మండల ప్రజలకు తాగునీరు కూడా దొరకని పరిస్థితి నెలకొంటుందన్నారు.అన్ని గమనిస్తున్న ఎమ్మెల్యే ప్రజా పాలనలో ప్రజలకు అన్యాయం చేయడం కోసం పని కట్టుకున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగు, తాగునీటికి ఎలాంటి కష్టాలు ఉండేవి కావని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చొరవతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డినియోజకవర్గ ప్రజలకు సాగు, తాగునీరు పుష్కలంగా అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయకట్టు పొలాలకు సాగునీరందించి రైతుల బాధలను తీర్చేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్ల యాదగిరి, కోఆప్షన్ మాజీ సభ్యులు చాంద్ పాషా, మాజీ సర్పంచులు కురుమూర్తి,శివశంకర్,ఆంజనేయులు,రమేష్ నాయకులు కొత్తపల్లి మాసన్న, రాజ్ కుమార్, టికే కృష్ణ,మాజీ ఎంపిటిసి రామచందర్ సీనియర్ నాయకులు విజయేందర్ రెడ్డి, భరత్ రెడ్డి,బాలకృష్ణ, మనోజ్ కుమార్,గడ్డమీద రవికుమార్, ప్రవీణ్ చారి, రాము, కొత్తపల్లి ఆంజనేయులు మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | మార్చి 25, 2025 | www.navatelangana.com

ఏప్రిల్ 9న మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహ ఆవిష్కరణ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏప్రిల్ 9న సామాజిక వేత్త, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని ఆయ న కాంస్య విగ్రహ ఆవిష్కరణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను. ప్రొఫెసర్ డాక్టర్ ఖాసీంను, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్లను సోమవారం మండల బీసీ సంఘం నాయకులు, విగ్రహ ఆవిష్కరణ కమిటి సభ్యులు ఆహ్వానించారు. వీరితో పాటు మరికొంత మంది ప్రముఖులను ఆహ్వానించినట్లు కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, బహుజన సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, భగవం త్ గౌడ్, రామన్ గౌడ్, ఇగరంబాగ శ్రీనివాసులు, శంకర్ గౌడ్, గంగనమోని శివ, చీర్లం శివయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకోవాలి..

- ఉపాధి పనులు నాణ్యతగా చేపట్టాలి
- ఎంపీడీవో కృష్ణయ్య.



నవతెలంగాణ - ఊరుకొండ

ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతగా నిర్మించుకోవాలని.. ఉపాధి హామీ పనులు సమయానుకూలంగా నాణ్యతగా చేపట్టాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. సోమవారం ఊరుకొండ మండలంలోని గుండ్లగుంటపల్లి, నర్సంపల్లి గ్రామాలను సందర్శించి.. గుండ్లగుంటపల్లి నుండి రెడ్యానాయక్ తాండా వరకు ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం గుండ్లగుంటపల్లి, నర్సంపల్లి నర్సరీలను సందర్శించి నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యకం చేస్తూ వారం రోజుల్లోగా నిర్వహణ మెరుగుపరుచు కోవాలని హెచ్చరించారు. అదేవిధంగా నర్సంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొను పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటించాలని లబ్ధిదారులకు తెలియజేశారు. గ్రామంలో రోడ్లపై మురుగు నీరు పారుతుండటంతో సంబంధిత ఇంటి యజమానులకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మంజుల పంచాయతీ కార్యదర్శులు సాయి రూప, మంజుల, టెక్నికల్ అసిస్టెంట్ భారతమ్మ, ఈసీ జగన్ లాల్, ఫీల్డ్ అసిస్టెంట్ కళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని డీఈవో తనిఖీ



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

తాడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని డీఈవో ఏ.రమేష్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ పరీక్ష కేంద్రంలో 229 మందికిగాను 228 మంది పరీక్షకు హాజరయ్యారని డీఈవో తెలిపారు ఎటువంటి మాల్రాక్టీస్కు అవకాశం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఇన్విజిలేటర్లు, ఇతర పరీక్షల పర్యవేక్షకులకు సూచించారు. సెల్ ఫోన్లతో ఎవరూ లోపలికి వెళ్లకుండా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే లోపలికి అనుమతించాలని పోలీస్ సిబ్బందికి డీఈఓ సూచించారు.

అత్యవసరం సేవ చేయడంలో ముందుండాలి

- ఈఎంఆర్ఐ ఫకీర్ దాస్



నవతెలంగాణ- తెలకపల్లి

రోగులకు అత్యవసర సేవలు అందించడంలో అత్యవసర సేవలు అందిస్తున్న 108 సిబ్బంది ముందుండి ఆరోగ్య సేవలు వేగవంతంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఈఎంఆర్ఐ (గ్రీన్ హెల్త్ సర్వీస్ హెడ్ ఆఫీస్ అధికారి) ఫకీర్ దాస్ సూచించారు ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అత్యవసర సేవలు108 వాహనాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వాహనంలో పనిచేస్తున్నటువంటి మెడిసిన్ పనిముట్ల పనితీరును వారు పరిశీలించారు.108 వాహన సిబ్బందికి సర్వీస్ కు సంబంధించినటువంటి పలు విషయాలను వివరించి సూచనలు చేశారు. అత్యవసర సమయాలలో తక్షణమే స్పందించి ప్రజల యొక్క ప్రాణాలను కాపాడటంలో ముందుండాలని వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగకర్నూలు జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు,108 సిబ్బంది , శ్రీకాంత్, పైలెట్ కురుమూర్తి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆరోగ్యం కోరుతూ పూజలు

నవతెలంగాణ - బల్మూరు

ఇటీవల అస్వస్థతకు గురైన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోగ్యాన్ని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గుడిబండ రామలింగేశ్వర ఆలయంలో గంగా గౌరీ మాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, రాంప్రసాద్ గౌడ్, సుధాకర్ గౌడ్, నర్సింగరావు, శ్రీనివాసులు, రామచంద్రయ్య, ఖదీర్, మశన్న, వెంకటయ్య రమేష్, జిల్లా నాయకులు మోహన్ రెడ్డి చంద్రమోహన్, భూచన్న, రామచంద్రారెడ్డి, సైదులు కాట్రాజ్ పద్మ, చిట్టెమ్మ, శంకర్ గౌడ్,రామస్వామి గౌడ్, నరసింహ,గంగాధర్,ఈశ్వర్, కాశీనాథం సెట్,లాల్ రెడ్డి, శక్రు నాయక్, ఇక్బాల్, సుదర్శన్, అశోక్, ఆనంద్ గౌడ్, జాంగిర్, గుయ్యం వెంకటేష్, రాములు, బాలరాజు, ఇనాయత, రాములు, శ్రీనివాస్ యాదవ్, లింగమయ్య, బాలయ్య, శంకర్,వెంకటయ్య, వెంకటస్వామి, యాదగిరి,హత్య నాయక్, మల్లా చారి, మల్లయ్య, జగన్,బాలచంద్రి, కిట్టు, రమేష్, సుభాష్, కాట్రావత్ గణేష్,రాజు, జగపతి,రాకేష్,గాజుల కోటేష్, రోడ్డ మహేష్,శివశంకర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



ఉపాధి కూలీలకు రూ.600 చెల్లించాలి

నవతెలంగాణ-ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం కొరటికల్ గ్రామంలో సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు అధ్యయనం చేయడం జరిగిందని జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. వేసవికాలంలో కూలీలకు మంచినీరు, టెంటు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలని అన్నారు. ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అను గుణంగా వ్యవసాయ కార్మికుల కూలీల కూలీ రేట్లు పెంచాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మాగాని ప్రశాంత్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు సర్వం సిద్ధం

- సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఫంక్షన్ హాల్
- నేడు కల్వకుర్తికి రానున్న భారీ కంపెనీలు
- నెరవేరనున్న నిరుద్యోగుల కిరకాల వాంఛ



నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మేఘ జాబు మేళ కు కల్వకుర్తి పట్టణంలో సర్వం సిద్ధమైంది. సికేఆర్ ఫంక్షన్ హాల్లో నేడు జరిగే ఉద్యోగాల ఎంపిక కార్యక్రమం సజావుగా నిర్వహించడానికి ఐక్యత ఫౌండేషన్ అన్ని ఏర్పాట్లు చకచకా పూర్తి చేసింది. 50 కి పైగా కార్పొరేట్ కంపెనీలు కల్వకుర్తి పట్టణానికి వచ్చి వారికి అవసరమైన సిబ్బందిని ఎంపిక చేసుకోనున్నారు. సికేఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఉద్యోగ ఎంపికకు ముందు ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అమ్మ నాన్నలు జ్యోతి ప్రజ్వలన చేసి కొలువుల ఎంపికను ప్రారంభించనున్నారు.మంగళవారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఉద్యోగాలను పొందాలనుకునేవారు ముందుగా వచ్చి ఐక్యత ఫౌండేషన్ డైరెక్టర్లను కలవాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. వెయిటింగ్ హాల్లో ఎప్పటికప్పుడు కంపెనీలు తమకు అవసరమైన సమాచారాన్ని చెబుతుంటారని వాటిని గుర్తించి ఆయా కంపెనీ యాజమాన్యాలను నిరుద్యోగులు కలిసి తమ ధ్రువపత్రాలను చూపించాల్సి ఉందన్నారు. ఆధార్ కార్డు తో పాటు తాము చదివిన సర్టిఫికెట్లు చూయించి ఉద్యోగాలకు ఎంపిక కావాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో హైదరాబాదులోని కంపెనీల చుట్టూ నిరుద్యోగులు కాళ్ల చెప్పులు అరిగేలా తిరిగే వారిని అయినా కూడా కంపెనీ యాజమాన్యాలు నిరుద్యోగుల విజ్ఞప్తిని తిరస్కరించే వారిని గుర్తు చేశారు. ఇప్పుడు కల్వకుర్తి గుమ్మానికి కంపెనీలు రావడం ఈ ప్రాంత నిరుద్యోగుల పాలిట వరంగా భావించవచ్చన్నారు. రోజురోజుకు ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య తగ్గిపోతున్న తరుణంలో సాంకేతిక చదువులు ఉన్నత ఐఐటి వంటి కోర్సులు చేసిన వారు సైతం ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో మన ప్రాంతానికి వచ్చే కంపెనీల ఖాళీలలో చేరి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఎంపిక కార్యక్రమం సమయంలో నిరుద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా ఐక్యత ఫౌండేషన్ డైరెక్టర్ల దృష్టికి తీసుకురావాలని కోరారు. మధ్యాహ్నం భోజన సదుపాయం సైతం ఉంటుందని ఆయన తెలిపారు.



యువత సమసమాజ స్థాపన కోసం పయనించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్
- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. డి. జబ్బార్



నవ తెలంగాణ వనపర్తి

యువత సమసమాజ స్థాపన కోసం పయనించాలని, దేశ సంపద కొంతమంది చేతుల్లో ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. డి. జబ్బార్ అన్నారు. వనపర్తి జిల్లా పానగల్ మండలం రేమద్దుల గ్రామంలో ఆదివారం రాత్రి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి వెంకటయ్య ఆధ్వర్యంలో రేమద్దుల గ్రామంలో టీచేతు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు టీ సాగర్, ఎండి జబ్బార్ మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులో చూపిన తెగువ భిన్నమైన ఆలోచన ఈ దేశం మార్పు కోసం యువతను క్రమమైన పద్ధతిలో నడిపించే మార్గంలో ఆయన భావాజాలం ఉందని అన్నారు. స్వాతంత్రం సిద్ధించి దాదాపు 80 సంవత్సరాలు సమీపిస్తున్న అసమానతలు తగ్గకుండా ఇంకా పెరిగిపోతున్నాయన్నారు. దేశ సంపద కొంతమంది చేతుల్లో ఉందని, యువతకు ఉపాధి పగటి కలగా మారిందని అన్నారు. దేశంలో మహిళలకు అభద్రతాభావం పెరిగిందని, వారి పై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. పాలకులు పట్టించుకోవడం లేదని ఘాటుగా విమర్శించారు. మతం పేరా ప్రజలను రెచ్చగొడుతున్నారని తెలిపారు. భగత్ సింగ్ పై పెట్టిన రాజద్రోహం కేసులు పాలకలకు నచ్చని వారిపై మోపుతూనే ఉన్నారని అన్నారు. రాబోయే కాలంలో భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్ చుయించిన మార్గంలో సమసమాజ స్థాపన కోసం పయనించాలని నేతలు పిలిపించారు. బహిరంగ సభ అనంతరం ప్రజావాగ్యకరుడు రాజారాం ప్రకాష్ టీం ఆటపాటలతో ప్రజలను రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి వెంకటయ్య భగత్ ఎం. వెంకటయ్య నీలం ఆంజనేయులు వి. భాస్కర్, ఎం. డి. ఖాజా, జి. మల్లేష్ విద్యార్థులు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులకు అనుకూలంగా బడ్జెటును సవరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ వనపర్తి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు అనుకూలంగా సవరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లికేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు- ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలులి అనే అంశంపై సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఏం. పరమేశ్వర ఆచార్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు గణేష్ లు పాల్గొని ప్రసంగించారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పేదలకు వ్యతిరేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని ఈ బడ్జెట్లో సంపన్నులను మరింత సంపన్నులుగా చేసేందుకు ప్రతి పాదనలు ఉన్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా పదివేల కోట్ల రూపాయలు బడ్జెట్ తగ్గించి పెట్టారని, ఎరువుల సబ్సిడీకి 11,000 కోట్లు కోత పెట్టారని, ఉపాధి హామీకి రూ.3,000 కోట్లు తగ్గించారన్నారు. సంక్షేమ పథకాలకు కోతలు, కార్పొరేట్లకు ఇచ్చే రాయి తీలు విపరీతంగా పెంచాలని విమర్శించారు. స్కీం వర్కర్లు అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ,మధ్యాహ్న భోజన కార్మికులు తదితర కోటి మంది కార్మికులను కార్మికులుగా గుర్తించాలని ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 2013లో 45వ సమావేశంలో తీర్మానం చేసిన నేటికీ కార్మికులుగా గుర్తించలేదని విమర్శించారు. ఎలాంటి వేతనాలు పెంచ లేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే చర్యలు చేపట్టలేదని అన్నారు. షెడ్యూలు కులాలు జనాభా 16 శాతం ఉన్నది ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం 16 శాతం నిధులు కేటాయించాలని, కానీ ఐదు శాతం మాత్రమే బడ్జెట్లో కేటాయించారన్నారు. ఏడు శాతం జనాభా ఉన్న గిరిజనులకు అంతే శాతం నిధులు కేటాయించాలని, కేవలం రెండు శాతం మాత్రమే నిధులు కేటాయించడం అన్యాయం అన్నారు. రాష్ట్ర బడ్జెట్ వాగ్దానాలు ఎక్కువ అమలు తక్కువ అన్నట్టుగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ప్రకటించి అమలులో వెనుకబడిందని విమర్శించారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటా ,విభజన హామీల అమలు అందుకు తగిన విధంగా కేటాయింపులు లేవని అన్నారు. శాసనసభలో ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ను 3,04,865 కోట్ల ప్రతిపాదించారని, అందులో మహాలక్ష్మి పథకానికి అర్హులైన వారు రాష్ట్రంలో సుమారు ఒక కోటి పది లక్షల మంది ఉంటే 50 శాతం కుటుంబాలకు మహిళలకు 20వేల చొప్పున ఇచ్చిన ఏడాదికి 10,008 కోట్లు ఇవ్వాల్సి న అవసరం ఉందన్నారు. కానీ ఈ బడ్జెట్లో కేవలం 4206 కోట్లు మాత్రమే కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇండ్లు లేని వారు సుమారు 30 లక్షల మంది ఉన్నారని, వీరందరికీ ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని కేటాయించిన నిధులతో ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామంటూ వ్యవ సాయ కూలీలను నమ్మబలికి బడ్జెట్ ప్రతిపాదనలో మాత్రం మొండి చేయి చూపారని విమర్శించారు.రాష్ట్ర విభజన హామీలను గాలి కొదిలేసారని గుర్తు చేశారు. రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఐఎం, హై స్పీడ్ రైల్వే ట్రాక్ లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. ప్రధాని మోడీ దేశంలో 25 కోట్ల మందిని దారిద్రరేఖకు దిగకు తెచ్చామని చెప్పూనే ,2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో కార్మికులు, పేదలకు అనుకూలంగా సవరణలు చేయాలని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశ ంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, సీపీఐ(ఎం) నాయకులు గంధం మదన్, గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, ఎల్. బిసన్న, పడిగన్న పాల్గొన్నారు.

100 శాతం సీఎంఆర్ ధాన్యం అప్పగిస్తేనే
మిల్లర్లకు వచ్చే సీజన్ ధాన్యం కేటాయింపు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవ తెలంగాణ వనపర్తి

2024-25 వానాకాలం సీజన్ కు సంబంధించి 100 శాతం సీఎంఆర్ ధాన్యం అప్పగించిన మిల్లర్లకు మాత్రమే తదుపరి సీజన్ ధాన్యం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు, సివిల్ సప్లై కార్పొరేషన్కు మిల్లర్ల నుంచి రావాల్సిన సీఎంఆర్ ధాన్యంపై పౌరసరఫరాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం సీజన్ కు సంబంధించి 100% సీఎంఆర్ ధాన్యం అప్పగించిన మిల్లర్లకు మాత్రమే తదుపరి సీజన్ ధాన్యం కేటాయించాలని ఆదేశించారు. 2023-24 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై కార్పొరేషన్కు అప్పగించాల్సిన పెండింగ్లో ఉన్న సీఎంఆర్ ధాన్యాన్ని వేగంగా మిల్లర్లు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సీజన్లలో ధాన్యం తీసుకొని ఇప్పటివరకు సీఎంఆర్ ఇవ్వని మిల్లులపై కేసులు బుక్ చేసి, ఆర్ఆర్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. గత వానాకాలం సీజన్ కు సంబంధించి ఇంకా 59 వేల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని, ఈసారి 100% పూర్తి చేసిన వారికే తదుపరి ధాన్యం కేటాయించబడుతుందని చెప్పారు. అదేవిధంగా, రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం జగన్, డీటీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విరమించిన రిలే నిరాహార దీక్షలు

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



పెంట్లవెల్లి మండలంలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోగత ఎనిమిది రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. రిలే నిరహార దీక్షలకు స్పందించిన మండల తహసిల్దార్ విజయ సింహ దీక్ష శిబిరాన్ని సందర్శించి మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 22,27 లోని ఇండ్ల స్థలాలకు కొనుగోలు చేసిన భూమిని పై అధికారులతో మాట్లాడి ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కారం చేసేందుకు కొంత సమయం ఇవ్వాలని, వీలైనంత తొందరగా సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కావున నిరహార దీక్షలను విరమించాలని ఆయన కోరారు. ఆ సంద ర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ తహసీల్దార్ విజయసింహ స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం రిలే నిరాహార దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, తిమ్మ స్వామి, ఎల్ల గౌడ్, పెంటయ్య, గోపాల్, నాగమణి, ఖాదర్ బి, నిరంజన్, కళ్యాణ్, బాలస్వామి, చిట్టెమ్మ, అనంతమ్మ, గోవిందమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

హక్కుల అడిగితే అర్ధరాత్రి అక్రమ అరెస్టులా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికలకు ముందు తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని హైదరాబాద్ వెళుతున్న ఆశా కార్యకర్తలను మరియు సీఐటీయూ నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. నిన్న సాయంత్రం ఐదు గంటల నుంచి అరెస్టుల పర్వం మొదలుపెట్టిన పోలీసులు మహిళలని చూడకుండా అర్ధరాత్రి వేళ కూడా ఇంటి తలుపులు తట్టి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని గత టిఆర్ఎస్ ప్రభుత్వం కంటే భిన్నంగా ఉందని భిన్నంగా ఉందని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కరించమని అడుగుతే అక్రమంగా అరెస్టు చేస్తారా అని ఆయన మండిపడ్డారులి ప్రజాపాలనంటే ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఆశా వర్కర్లటెంట్ల దగ్గరికి వచ్చి మీ సమస్యలు పరిష్కరిస్తాం. పక్క రాష్ట్రంలో ఇస్తున్నట్లు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని మొదటి సంతకం ఆశా వర్కర్ల ఫైల్ మీదనేపెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాగ్దానం చేయడం జరిగింది. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక రకాల హామీలు అమలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మాత్రం అక్రమ నిర్బంధాల పేరుతో కార్మికులను నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు ఆపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



హైదరాబాదులో మంగళవారం జరుగుతున్న తాడూర్ మండల ఆశా వర్కర్ల చలో కమీషనరేట్ ముట్టడికి వెళుతున్నారు. ముందస్తుగానే అరెస్టు తగదని ఆశ వర్కర్లు సుజాత సుమిత్ర అన్నారు. చాలి చాలని వేతనాలతో ఆ కుటుం బాలను నెట్టుకొస్తున్న మమ్మల్ని ముందస్తు అరెస్టులు చేసి మా కడుపులు కొట్టదని ప్రభుత్వాన్ని వేడుకున్నారు .అరెస్టు చేసిన వారిలో కేవీపీస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ఆశ వర్కర్లు తాడూరు మండలం సుజాత మంగ సుమిత్ర లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

వంగూరు: ఆశాలు మహిళలని కూడా చూడకుండా అక్రమంగా రాత్రి వేళలో అరెస్టు లు చేసి పోలీసులు స్టేషన్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాలస్వామి ఖండించారు.అరెస్టు చేసిన ఆశాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మదనపురం : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశా కార్యకర్తలు అన్నారు.ధర్నాకు వెళ్తున్న ఆశాలను మదనాపురం పోలీసులు అరెస్టులు చేసి పోలిస్ స్టేషన్ కి తరలించిన నేపత్యంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ మాట్లాడారు. అనుమతులతో అడిగి ధర్నా చేస్తే కూడా నిర్బంధాలు అరెస్టులు లాటి చార్జీలు చేస్తారా అని కాంగ్రెస్ పార్టీని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ప్రశ్నించారు. సోమవారం నాడు చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న ఆశలను ముందుగా ఒకరోజు ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి పోలీసులు అరెస్టు చేయడం, రాత్రి పూట కూడా పోలీస్ స్టేషన్లో ఆశలను అరెస్టు చేయడం ఇది ఎంతవరకు సమంజసమన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు

- వేటగాళ్లపై ప్రత్యేకంగా నిఘా..
- అచ్చంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ సుభార్.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్





అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అచ్చంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ సుభార్ తెలిపారు సోమవారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడారు. అచ్చంపేట ఫారెస్ట్ రేంజ్ పరిధి 2800 హెక్టార్లు విస్తరించి ఉందన్నారు. రంగాపూర్ , కొండనాగుల, ఐనోల్, ఘనపూర్ ,సిద్దాపూర్ ఐదు సెక్షన్ లుగా గా విభజించడం జరిగింది అన్నారువన్యప్రాణులు దాహం కోసం గ్రామాల్లోకి రాకుండా ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని వన్యప్రాణుల త్రాగునీటి కోసం చెక్ డ్యామ్ లు -2, పర్కులేషన్ ట్యాంకులు-5 నిర్మాణం చేస్తున్నామని వీటిని సోలార్ మోటార్ ద్వారా నీటితో నింపడం జరుగుతుందన్నారు.మరో 11 పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు వన్యప్రాణుల సంచార వివరాలు తెలుసుకునేందుకు కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వేటగాళ్లపైన ప్రత్యేక నిఘా పెంచామని, బ్రాహ్మణపల్లి శివారులో గత నెలలో అడవి మాంసాన్ని తీసుకొచ్చిన ఐదు మందిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. అదేవిధంగా అడవిని నరికితే ఫారెస్ట్ చట్టాలు ఉపయోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్







నవ తెలంగాణ - నారాయణపేట

క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని వీసీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ నారాయణ పేటను వ్యాధి రహిత జిల్లాగా మార్చడానికి మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 14,707 పరీక్షలు నిర్వహించగా 903 కేసులు నమోదు కాగా వాటిలో 185 టార్గెట్ ఉన్నాయని అందులో 183 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. టీబీ వ్యాధిని అంతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కే. సౌభాగ్యలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిష్టమ్మ, సూపరింటెండెంట్ సులోచనమ్మ, శ్రీధర్, భీష్మ ఫౌండేషన్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షా కేంద్రం పరిశీలన..

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా సరళిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థుల హాజరు శాతం గురించి సీ ఎస్ ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని ఓ గదిలో బియ్యం బస్తాలు నిల్వ చేసిన స్థలంలోనే పెయింటింగ్ (కలర్) డబ్బాలు ఉండటం గమనించిన కలెక్టర్ వెంటనే వాటిని అక్కడి నుంచి తీసి వేయాలని ఆదేశించారు.

టీజీఆర్ఎస్ఏ డైరీ ఆవిష్కరణ..

టీజీఆర్ఎస్ఏ 2025 నూతన డైరీని సోమవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు చింతా రవి, సభ్యులు శ్రీకాంత్, రామకృష్ణ, బాలరాజు, రాణి దేవి, అజహర్, చైతన్య మహేష్ మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం..

జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల కోసం రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అంబలి ఏర్పాటు చేయడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే ప్రజలు, మిగతా వారందరూ వేసవిలో చల్లదనానికి అంబలి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కె.సుదర్శన్ రెడ్డి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఆత్మా రాం ఏడ్కే, కన్న జగదీష్, డాక్టర్ నరసింహారావు సగరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి నగదు పురస్కారం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దివంగత రాం పురం సిద్రాం రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఏఎంసీ చైర్మన్ రాంపురం శివరెడ్డి ఓ విద్యార్థికి నగదు పురస్కారం అందించారు. రాంపురం కుటుంబంలోని పిల్లలు గత 20 సంవత్సరాల నుంచి వరుసగా పట్టణంలోని శ్రీహంస వాహిని పాఠశాలలో విద్యాబోధన చేశారు. ఈ క్రమంలో తండ్రి జ్ఞాపకార్థం ఏటా ఆ పాఠశాలలో టాపర్ గా నిలిచిన విద్యార్థికి పదవ తరగతికి సంబంధించిన పూర్తి ఫీజు చెల్లిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో 2024 - 25 విద్యా సంవత్సరంలో హెూమ్ ఎగ్జామ్స్, రివిజన్ టెస్టు లు, గ్రాండ్ టెస్ట్, ప్రీ ఫైనల్ తో పాటు పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన వత్తు గుండ్ల గ్రామానికి చెందిన నితిన్ కుమార్ కు ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి చేతుల మీదుగా నగదు పురస్కారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించాలని సూచించారు. విద్యార్థి దశలోనే చదువుతోపాటు క్రమశిక్షణ, దేశభక్తిని కలిగి ఉండాలని తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, డీసీసీ మాజీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్‌కుమార్, పెరెంట్ నర్సింహులు, నిర్వహకులు రామపురం వీరేశ్వర్‌రెడ్డి, సంపత్‌కుమార్, వత్తుగుండ్ల మాజీసర్పంచ్ హన్మంతు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల అరెస్ట్

నవతెలంగాణ - ఇటిక్యాల

ఆశా కార్యకర్తల ఛలో హైదరాబాద్ కలెక్టరేట్ కార్యాలయ ముట్టడిలో భాగంగా రాష్ట్ర ఆశా వర్కర్ల కమిటీ నాయకుల పిలుపుమేరకు.. సోమవారం ఇటి క్యాల, ఎర్రవల్లి మండలంలోని ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు బయలుదేరిన విషయం తెలుసుకున్న ఇటిక్యాల ఎస్ఐ వీ.వెంకటేష్, పోలీస్ సిబ్బంది, రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల సూచన మేరకు.. ఎర్రవల్లిలో ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకొని ఇటిక్యాల పోలీస్ స్టేషన్ కు తరలించారు.

అనాథలను ఆదుకోవాలి..



ఇటిక్యాల: జోగుళాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం చర్లగార్లపాడు గ్రామం తల్లిదండ్రులను కోల్పోయి నిస్సహాయలైన ము గ్గురు అనాథ పిల్లలను ప్రభుత్వం ఆదు కోవాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్. ప్రేమ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మల్దకల్ మండలం చర్ల గర్లపాడు గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లల తల్లిదండ్రులు కొంతకాలం క్రితం అనారోగ్యంతో చనిపోయారని..వారిని ప్రభుత్వం ఆదుకొని.. వారికి గురుకుల సీట్లు ఇప్పించాలని కోరారు.అనాథ పిల్లలకు విద్య, వసతి అందించినట్లు ఉంటుందని, కలెక్టర్ ఆ ముగ్గురు పిల్లలకు సీట్లు ఇప్పించాలని కోరారు.

ప్రజావాణికి 25 ఫిర్యాదులు



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజా వాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్ట ర్‌తో పాటు అదనపు కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు అదనపు కలెక్టర్ రెవెన్యూ బెం షాలం, ఆర్డీఓ రాంచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. వారంరోజులలో పనితీరు మెరుగుపర్చుకుని, లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లాలోని ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్, కోస్గి మండలాల పరిధిలో ఉపాధి హామీ పథకం పనులు వన మహోత్సవం, స్వచ్ఛభారత్ మిషన్‌కు సంబంధించి ఉపా ధి సృష్టించిన నివేదిక, కార్మిక సమీకరణ, గ్రామాల వారీగా లేబర్ నివేదిక, సగటు వేతన రేటు, గ్రామాల వారీగా సగటు వేతన రేటు, వన మహోత్సవం నర్సరీలు, అంకు రోత్పత్తి, 100 రోజులు పూర్తిచేసుకున్న కుటుంబాలు, సకాలంలో చెల్లింపు, ఆధార్ ఎన్పీసీఐ, తిరస్కరించ బడిన లావాదేవీల పునరుత్పత్తి, జిల్లాలో మెటీరియల్ చెల్లింపు, ఎస్ బీఎమ్ కార్యకలాపాల పై ఎంపీడీవోలు ఎంపీవో లు ఏపీవోలు, ఈ సీ లు, టి ఏ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల విష యంలో అధికారులు, సిబ్బంది చాలా అలసత్వం వహి స్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని చెప్పారు. ఒక్కో గ్రామం లో కేవలం 8 నుంచి 10 మంది మాత్రమే ఉపాధి పనులకు రావడం ఏమిటని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో ఎంపీడీవోల పర్యవేక్షణ కొరవడిందని, ఎంపీవో లు, ఏపీవోలు, ఈ సీలు, టీఏ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎవ్వరూ కూడా సరిగ్గా పనిచేయడం లేదన్నారు. అధికారులు, ఉద్యోగులు మహబూబ్ నగర్ నుంచి వస్తున్నారో ? ఎక్కడి నుంచి ఇక్కడికి వస్తున్నారో అంతా తెలుసని, మంగళవారం నుంచి ఉదయం 7 గంటల వరకు గ్రామాలలో ఉండి ఉపాధి పనులకు కూలీలను అధిక సంఖ్యలో తీసుకువెళ్లి పనుల్లో వేగం పెంచాలన్నారు. వారం రోజులలో పనితీరు మెరుగు పర్చుపోక పోతే కిందిస్థాయి సిబ్బంది నుంచి పై సాయి అధికారి వరకు చర్యలు ఉంటాయన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మిగతా జిల్లాలలో ఉపాధి హామీ పనులు, వనమహోత్సవం, స్వచ్ఛ భారత్ మిషన్ పనులు బాగా జరుగుతున్నాయని, మన జిల్లాలో ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. ముఖ్యంగా మద్దూరు, కోస్గి, దామరగిద్ద మండలాలలో ఉపాధి హామీ పనులలో ప్రగతి ఏమీ లేదని చెప్పారు. ఎందుకింత నిర్లిప్తత ఉందని ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు ఏపీవోలను కలెక్టర్ నిలదీశారు. ఉపాధి హామీ లాంటి పెద్ద పథకాన్ని వెనుకబడిన మన జిల్లాలో ఉపయోగించుకోకపోతే ఎలా ? అని, వారం తర్వాత కూడా ఇదే పరిస్థితి ఉంటే చర్యలు ఉంటాయని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీఆర్డీఓ మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఆపండి : సీఐటీయూ



నవతెలంగాణ - నారాయణపేట

అక్రమ అరెస్టులను మానుకొని, ఆశా కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేని ఫెస్టోలో పేర్కొన్న కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీ. వెంకట్రామరెడ్డి, బాల్‌రామ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం చలో హైదరాబాద్ కోటి కమిషనరేట్ ధర్నాకు వెళ్తున్న ఆశా కార్యకర్తలను నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఆశలను, సీఐటీయూ నాయకులను ఎక్కడికి ఎక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచడం దారుణమని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌లు విమర్శించారు. 24 గంటల పాటు ఆశా కార్యకర్తలు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ అనేక ఒత్తిడిలకు, పని భారానికి గురవుతున్నారని కనీస వేతనం అందక పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం పెరగడం లేదన్నారు. కనీస అవసరాలను తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి విద్యా, మంచి వైద్యం ఆశా కార్యకర్తలు అందుకోలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు ఆశాలకు హామీలు రాతపూర్వకంగా ఇచ్చినప్పటికీ వాటిని నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహి స్తున్నారని విమర్శించారు. ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేదాకా ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామ రెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, ఆశా కార్యకర్తలు రాణి, సంగీత, కవిత, నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్లో జయమ్మ, నర్మదా తారమ్మ మం జుల, మమత, ప్రమీల కోస్గి పోలీస్ స్టేషన్లో రాధ, విజయలక్ష్మి, ఆర్ విజయలక్ష్మి, పరమేశ్వరి, రాధ, సత్యమ్మ, అంజమ్మ, ఇందిరా మణి,ఎన్వీ రమణి, అశోక, సుజాత లను నర్వ పోలీస్ స్టేషన్ లో అరెస్టు చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



మహబూబ్‌నగర్ డెస్క్ : మాగనూరు మండల కేంద్రంలో అరెస్టులు మానుకొని ఆశా కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం చలో కోటి కమిషనరేట్ ధర్నాకు వెళ్తున్న ఆశా కార్యకర్తలను మానూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి ఎక్కడ అరెస్టు చేయడం దారుణమని విమ ర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఆశా కార్యకర్తలకు హామీలు రాతపూర్వకంగా ఇచ్చినప్పటికి వాటిని నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఆశాకార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేదాకా ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. మాగనూరు మండలం పోలీస్ స్టేషన్లో ఆశా కార్యకర్తలు అనంతమ్మ, అంజమ్మ, సరిత, ఆశమ్మ, లను అరెస్టు చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గ్రీవెన్స్ డే కు 6 ఫిర్యాదులు : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ నారాయణపేట జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 6 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖ ను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యా దగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. ఎస్పీ కార్యాలయానికి, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులు మధ్య వర్తులని తీసుకు రావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని కోరారు.

క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే చర్యలు..

ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున ప్రస్తుతం చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడటం జరుగుతుందని, యువత బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆలాంటి వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, తమ కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. యువత ఆలాంటి వాటికి దూ రంగా ఉండాలని కోరారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారిపై కూ డా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంట్లో తల్లి దండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన నిఘా ఏర్పాటు చేయాలని, పిల్లలు ప్రతి రోజూ వారు చేస్తున్న పనులపై ఆరాతీయాలన్నారు. క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైన తర్వాత పిల్లల్లో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. లేని ఎడల మీ డబ్బులు, పిల్లల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటు ందని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్స్ అనేవి చట్టారీత్యా నేరమని అట్టి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు.

వివాహ వేడుకల్లో.. మాజీ ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ డెస్క్ : ఊట్కూర్ మండల కేంద్రంలో సోమవారం సోమప్ప కుమారుడు నరసింహ వివాహ వేడుకల్లో మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

అర్ధరాత్రి అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న సంఘటన ఊట్కూర్ మండలంలో చోటుచేసుకుంది సోమవారం ఎస్సై కృష్ణంరాజు తెలిపిన విరాలు ప్రకారం యుతంగా ఉన్నాయి . మండల పరిధిలోని అవుసులోనిపల్లి గ్రామ శివారులో ఇసుక లోడ్ తో ఉన్న ట్రాక్టర్ ను పట్టుకోనీ పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని అలాగే డ్రైవర్ సాలా రాము అవుసులోని పల్లి గ్రామానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోండి

- పీఆర్‌టీయూ టీఎస్

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం లో సోమవారం పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీ.వెంకట్ రెడ్డి కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కలిసి అకాల మరణంపొందిన ఉపాధ్యాయ కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టి వారి కుటుంబాలను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో ఖాళీలు లేకపోవడంతో చాలా ఇబ్బందిగా మారిందని, సూపర్ న్యూ మరి పోస్టులు సృష్టించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. నారాయణపేట జిల్లా ఏర్పడి 6 సంవత్సరాలు అయిన పూర్తి స్థాయిలో జెడ్పీ జీపీఎఫ్ అకౌంట్లు ఆన్‌లైన్ కాకపోవడంతో ఏర్పడు ఇబ్బందులను కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ వీటి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని తెలిపారు. జిల్లాలో మిగిలిన కొన్ని సమస్యలు కలెక్టర్ కు తెలుపగా వెంటనే వాటిని ఈ విద్యా సంవత్సరం ముగిసేలోగా పరిష్కారం చేద్దామని తెలిపినట్లు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు.



భూగర్భజలాలు ఇంకిపోయి వరి ఎండిపోయింది : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - నారాయణపేట

భూగర్భ జలాలు ఇంకిపోవడంతో అంతకు ముందు బాగా నీరు వచ్చే బోరుబావి నుంచి ప్రస్తుతం చుక్కనీరు రాక నారాయణపేట మండలంలోని చిన్న జట్రం గ్రామంకు చెందిన రైతు కావాలి కమలమ్మ వరి పంట పాలకంకి తో ఉన్న వరి పంట పూర్తిగా ఎండిపోయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నారాయణపేట మండల పరిధిలోని చిన్న జట్రం గ్రామ శివారు లో ఉన్న వరి పంటను సందర్శించి పరిశీలించారు. నష్టపోయిన రైతు కమలమ్మ కుమారుడితో మాట్లాడారు. తనకున్న 5 ఎకరాల పొలంలో రెండు ఎకరాలు నాలుగు సంవత్సరాలుగా వరి సాగు చేసుకుని జీవించే వారమని సీపీఐ(ఎం) నాయకులకు తెలిపారు. పాల కంకితో ఉన్న పంట చేతికి వచ్చే సమయంలో ఎండిపోయిందని పంట పొలంలో గొర్రెలు విడువాలని అనుకున్నట్లు తెలిపారు. ఎకరానికి రూ.50 వేల రాబడి నష్టపోయానని తెలిపారు.నష్టపోయిన రైతుకు ఎకరం రు. 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ (ఎం) నాయకులు డిమాండ్ చేశారు. అన్న దాతను ఆదుకొనే విషయంలో ప్రభుత్వాలు ముం దుకు రావాలని కోరారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో బడా పారిశ్రామికవేత్తలకు రూ.16 లక్షల కోట్ల అప్పులను మాఫీ చేశారన్నారు.రైతులు పండించిన పంట నష్టంలో కూరుకుపోతే ఆదుకోవడానికి ప్రభుత్వాలు ముందుకు రావట్లేదని వాపోయారు. వెంటనే నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. జిల్లా అధి కారులు ఎండిపోయిన పంట పొలాలను సందర్శించి రైతులకు నష్ట పరి హారం అందజేయడానికి ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు.

గణేష్ ఆశయాలను కొనసాగించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్



నవతెలంగాణ- అలంపూర్

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాడి చివరి వరకు పేదల పక్షాన నిలిచిన కామ్రేడ్ సింగరాజు గణేష్ ఆశయాలను కొనసాగించాలని సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. సోమవారం గణేష్ స్వగ్రామంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు , జిల్లా కార్యదర్శి గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ ఉండవల్లి మండలం ప్రాగటూరు గ్రామానికి చెందిన సింగరాజు గణేష్ గ్రామంలో భూస్వాములు చేస్తున్న దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు గ్రామీణ ఉపాధి హామీలో, ప్రభు త్వ సంక్షేమ పథకాలలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాడారని గుర్తు చేశారు. పేద ప్రజల అండతో గ్రామంలో ప్రజా ప్రతినిధిగా తన భార్య రాధమ్మను సీపీఐ(ఎం) తరపున పోటీ చేయించి సర్పంచ్‌గా గెలిచారని అన్నారు. సర్పంచిగా పనిచేసిన కాలంలో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడంలో కృషి చేశారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్ని ప్రలోభాలు పెట్టిన పార్టీ నిర్ణయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి నడుచుకున్న గణేష్ నేటి యువ తరానికి, ప్రజాప్రతినిదులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. గణేష్ స్ఫూర్తితో జిల్లాలో మండలంలో దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా పీడిత ప్రజలను సమీకరించి పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాస్, జీ .రాజు, నర్మద, ఉప్పేరు నరసి ంహ, ఈదన్న, మద్దిలేటి, న్యాయవాదులు లక్ష్మణ్, మధు నాయకులు, వీరాచారి, బీఆర్ఎస్ నాయకులు కిషోర్, రవి ప్రకాష్ గౌడ్, సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, చెన్న రాయుడు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆలీ అక్బర్, ఆశన్న, నరసింహ, రాఘవేంద్ర యాదవ్, బి. నరసింహ, దానయ్య, రంగన్న, మధు, కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావులతో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 38 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. కే సిద్ధప్ప



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.కే. సిద్ధప్ప అన్నారు. టీబీ డే సందర్భంగా జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన టీ బీ డే మార్చ్ ర్యాలీ విజయవంతమైంది. ఈ సందర్భంగా కృష్ణవేణి చౌక్‌లో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జీ. రాజు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ కృష్ణవేణి చౌక్ నుంచి పాత బస్టాండ్ వరకు వైద్య సిబ్బంది,నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు మనందరి పంతం- టీబీ అంతం, అని నినాదాలు ఇస్తూ ప్రజలకు టీబీ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ పాత బస్టాండ్ వరకు ర్యాలీ కొనసా గిం చారు. అనంతరం పాత బస్టాండ్ సర్కిల్‌లో టీబీ వ్యాధిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధి కారి వైద్య సిబ్బంది, నర్సింగ్ కాలేజీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయి ంచారు. అనంతరం టీబీ వ్యాధి తగ్గించడంలో కృషి చేసిన వైద్యాధి కారులకు వైద్య సిబ్బందికి, పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల యంలో మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. టీబీ వ్యాధి గ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆస్పత్రి సూపరిం టెండెం ట్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, టీబీ ఎస్టిఎస్ సూపర్వైజర్లు, నర్సింగ్ కాలేజ్ స్టాఫ్, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభాలో..
నాలుగింట ఒకవంతు క్షయవ్యాధిగ్రస్తులు

- డాక్టర్ శివకుమార్‌రెడ్డి



నవతెలంగాణ - గట్టు

ప్రపంచ జనాభాలో నాలుగింట ఒకవంతు మంది క్షయవ్యాధి బారిన పడుతున్నారని డాక్టర్ శివకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్ టీ ఐ మిలిటరీ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ రెడ్డి, ఎం పీ హెచ్ పీ బీ ఆఫీసర్ సోమశేఖర్ హాజరై మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలు అలసట , తలనొప్పి , బరువు తగ్గడం, జ్వరం సాధార ణంగా మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో ఉంటు ందని, ప్రారంభంలో తక్కువ-శ్రేణి ఉండడం వ్యాధి పురోగతితో అధిక-శ్రేణి ఏర్పడడం జరుగు తుందన్నారు. రాత్రి పూట చెమటలు పడుతుండడం , ఆకలి మందగించడం జరుగుతుందన్నారు. క్షయవ్యాధి - టీబీ వ్యాధి అనేది బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందన్నారు. క్షయవ్యాధి దగ్గు, తుమ్మడం, ఉమ్మివేయడం ద్వారా గాలిలో కలుస్తూ తద్వారా ఆరోగ్యం వంతులకు సోకు తుందని అన్నారు. ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది క్షయ వ్యాధి బారినపడుతున్నారన్నారు. క్షయవ్యాధి అనాధి కాలం నుంచి బాధలు, మరణాలకు ప్రధాన కారణమవుతుందన్నారు. ఈ వ్యాధిని పురాతన మానవ వ్యాధులలో ఒకటిగా నమ్ముతారు, ఏళ్ల తరబడి క్షయవ్యాధి అనేది వైద్యపరమైన చిక్కులు, సామాజిక, ఆర్థిక ఇబందులు చూపుతుందని తెలి పారు. అనంతరం టీ.బీ వ్యాధిగ్రస్తులకు కిట్లను పంపిణీ చేశారు. క్షయవ్యాధి మైకోబాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ కోచ్స్ బాసిల్లస్ వల్ల వస్తుందని, శ్వాసకోశ మార్గం ద్వారా వ్యాపిస్తుందన్నారు. క్షయవ్యాధి సోకిన వ్యక్తులలో 10శాతం మంది మాత్రమే ఆక్టివ్ క్షయవ్యాధిని కలిగి ఉంటారన్నారు. మిగిలిన వారు బయటకు కనబడని స్థితిని కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వేజర్లు మల్లమ్మ, శకుంతలమ్మ, లఫ్లీ వుడ్ ఆఫీసర్లు వెంకటేశ్వర్ల, హరి, ప్రోగ్రాం సపోర్ట్ ఆఫీసర్ మునిస్వామి నాగరాజు, రాగిణి, పార్వతి, సీ ఓ హాలీంపాషా, వినోద్, పరమేష్, వాల్మీకి, లక్ష్మన్న, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీఓ

నవతెలంగాణ - గట్టు

మండల ఎస్సీ రైతులకు గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ జోగులాంబ గద్వాల భూగర్భ జల శాఖ ఎస్ సీ ఎస్‌డీఎఫ్ పథకం కింద ఎస్సీ రైతుల జీవనోపాధి కోసం బోర్ వెల్స్ తవ్వకం కోసం దరఖాస్తులను చేసుకోవాలని ఎంపీడీవో చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గట్టు మండలానికి 22 బోరు త్రవ్వకాల లక్ష్యాన్ని నిర్దేశించారని, దీని ప్రకారం.. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఎస్సీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి 15 రోజుల్లోపు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కి సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు వెంట జతపరచవలసిన ధ్రువపత్రాలు పట్టాదారు పాస్ పుస్తకం, రేషన్ కార్డు/ ఆహార భద్రతా కార్డు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కులధ్రువీకరణ పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

విద్యుత్ ఎస్ఈగా శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యుత్ ఎస్ఈ గా శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్ఈఈయూ 327 (ఐఎన్‌టీయూసీ) తరుపున ఎస్ఈ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సంస్థ కోసం కష్టపడి పనిచేయాలని, వినియో గదారులకు నాణ్యమైన కరెంటు అందిస్తూ వారికి సక్రమమైన సేవలు అందించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ నాయకులు అశోక్, సలీం, భాస్కర్, దేవేంద్ర, ఉదయ్ కిరణ్, మురళి, సురేష్, రాజశేఖర్, కృష్ణ, నగేష్ వెంకటేష్ నవాజ్, పరశురాముడు తదితరుల పాల్గొన్నారు.



సాగు నీరందించాలని రైతుల ధర్నా

- కలెక్టరేట్ ఎదుట 16 గ్రామాల రైతులు ఆందోళన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా పరిధిలో ఉండే 16 గ్రామాల రైతులు 20 వేల ఎకరాలకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు కలెక్టర్ బీ. ఎం సంతోష్‌కు ఫిర్యాదు చేసారు. తుంగభద్ర నదిలో 15 టీఎంసీల నీళ్లు నిల్వ ఉండగా 2 టీఎంసీలు వదిలితే పంటలు పండుతాయని రైతులు కలెక్టర్ వివరించారు. గతంలో ఆర్డీఎస్ నీళ్లకోసం కర్ణాటక రాష్ట్రంలోని ముఖ్యమంత్రి దగ్గరికి ఊపు కుంటపోయిన వ్యక్తులు నీళ్లు ఎక్కడ తెచ్చిండ్రని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. పంటలకు వెంటనే నీళ్లు వదలి పంటలను కాపాడి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

నేటి చలో హైదరాబాద్‌ను..
జయప్రదం చేయండి : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐ.కే.పీ వీ.ఓ.ఏల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నిర్వహించనున్న చలో సేర్ప్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఐకేపీ వీ.ఓ.ఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు డ్యాం అంజి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల హామీల్లో భాగంగా వీ.ఓ.ఏ లకు నెలకు రూ.20వేల వేతనం ఇస్తామని, వీవోఏ లను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని, అర్హులైన వీవో ఏ లకు సీసీలుగా పదోన్నతులు కల్పిస్తామని తదితర హామీలను ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని నమ్మామని, కానీ ప్రభుత్వం తమను మోసం చేసిందనీ విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి తమ సమస్యల పరిష్కరించమని అధికార యంత్రాంగానికి , స్థానిక ప్రజాప్రతినిధులకు అనేక సందర్భాల్లో వినతిపత్రాలు ఇచ్చామని, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మార్చి 25న (మంగళవారం) " వీవో ఏ చలో హైదరాబాద్" పేరుతో సేర్ప్ ముట్టడి కార్యక్ర మానికి పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వీవోఏలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలు గ్రామ స్థాయి లో అనేక రాజకీయ ఒత్తిడీలను ఎదుర్కొంటూ మహి ళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ గ్రా మీణాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఐకేపీ వీఓఏ లకు కనీసం ఐడీ కార్డులు ఇవ్వకుండా వారికి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నదని విమర్శించారు. జీవో నంబర్ 58 ని సవరించి ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించే వరకు సీఐటీయూ వారికి అండగా ఉండి పోరా డుతుందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , గద్వాల మండల అధ్యక్షు డు తిమ్మప్ప, కేటీదొడ్డి మండల అధ్యక్షుడు తిరుమలేష్ , వీఓ ఏలు వెంకటరామయ్య, మహేందర్, పురుషోత్తం, జావేద్ పాల్గొన్నారు.



భయం గుప్పెట్లో రాజోలి గ్రామస్తులు

- జనావాసాల్లో పాములు,తేళ్లు సంచారం
- చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గత రెండు రోజుల నుంచి మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాజోలి మండల కేంద్రంలో సర్వే నిర్వహి ంచారు. రాజోలి మండల కేంద్రంలో గత నెల నుంచి డ్రైనేజీ, ముఖ్యంగా కాలువలలో మురికి తీయడం లేదని, దీంతో దుర్గంధం వచ్చి ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని, ఇళ్ల మధ్య ముళ్ల పొదలు దట్టంగా పెరిగి ఉన్నాయని, దీనికి తోడుపాములు, తేళ్లు, కొండచిలువలు సంచారం చేస్తు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రజలు ప్రాణ భయంతో బిక్కుబిక్కు మంటూ కాపురాలు నివాసం ఉంటు న్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు న్యాయం జరగడం లేదని అర్హులను గుర్తించి తక్షణమే ఇండ్లు మంజూరు చేసి కట్టించాలని డిమాండ్ చేశారు. రాజోలి పొలిమేర నుంచి శాంతినగర్ వరకు బీటీ రోడ్డు వేయాలని, ఈ రోడ్డుతో చాలామందికి ప్రమాదాలు జరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వాపోయారు. రేషన్ కార్డులలో కూడా అవకతవకలు జరుగుతున్నాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపి ంచి న్యా యం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆర్. విజయ్ కుమార్ అన్నారు. రాజోలి మండల కేంద్రంలోని గాంధీ చౌక్ దగ్గర మటన్ పేరుతో అక్రమంగా ప్రహరీ నిర్మిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగు తుందని , గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా దౌర్జ న్యంగా ప్రహరీ నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. సాధా రణంగా రోడ్డుకి 30 ఫీట్ల దూరంలో ప్రహరీ నిర్మిం చాలని , ఈ విషయమై అధికారులు చూసి చూడన ట్టుగా ఉంటున్నారని వాపోయారు. రాజోలి గ్రామ మాజీ సర్పంచ్‌కి ఎన్ని సార్లు చెప్పిన లాభం లేకుండా పోయిందని అన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి ప్రతాన్ని ఎంపీడీఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సభ్యులు లక్ష్మన్న, కృష్ణ, నరసింహులు, మంజునాథ, ఆరు, ఆనంద్ బాబు, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు మధు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రం చేయాలి

- వ్యవసాయ కార్మికసంఘం జిల్లాప్రధాన కార్యదర్శి జీ. రాజు



నవతెలంగాణ - అలంపూర్

గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు అన్నారు. సోమవారం అలంపూరు మండల పరిధిలోని ఊట్కూర్, భీమవరం, యాపలదేవపాడు గ్రామాలలో ప్రజలు, ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సర్వే నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టు చంద్రావతికి అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోవడం వల్ల, బ్లీచింగ్ పౌడర్ వేయకపోవడంతో కలుషితమైన నీటిని ప్రజలు తాగుతున్నారని తెలిపారు. ఉట్కూర్ గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంక్ నుంచి నల్లాలకు కలుషితమైన నీరు వస్తున్నదని, అందులో జెర్రీలు, పక్షుల ఈకలు వస్తున్న అలాగే తాగాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. అధికారులు మిషన్ భగీరథ నీళ్లు వదిలే వారితో ట్యాంకులను శుభ్రం చేయించాలని, కలుషితమైన నీరు ప్రజలకు సరఫరా చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఉపాధి హామీలో పనిచేస్తూ ఉన్న సెంటు భూమిలేని కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ప్రభుత్వం ఏడాదికి 12, వేలు ఇస్తుందని, భీమవరం గ్రామంలో అర్హత లేని వారికి ఆత్మీయ భరోసా అందించారనే విషయం సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అవినీతికి తావులేకుండా పారదర్శకంగా భూమిలేని నిజమైన నిరుపేద కుటుంబాలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను గ్రామసభలలో ఎంపిక చేయాలని, పార్టీలకు అతీతంగా అందరికీ ఆత్మీయ భరోసా అందించాలని, కొత్తగా వివాహం అయిన వారికి రేషన్ కార్డులు, జాబ్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెలలు గడుస్తున్న ఉపాధి హామీ కూలీలకు చేసిన పనులకు డబ్బులు అందడం లేదని, దీనివల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సకాలంలో కూలీలకు డబ్బులు అందేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. ప్రస్తుతం ఎండాకాలంలో ఉపాధి కూలీలకు మంచినీరు సరఫరా చేయాలని అన్నారు. వాటర్ బాటిల్లతో ఉపాధి కూలీలు ఎవరి నీళ్లు వారే తెచ్చుకుంటున్నారని, ఉపాధి అధికారులు కూలీలకు బిందెల ద్వారా పని ప్రదేశంలో త్రాగడానికి మంచినీళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏండ్లు గడుస్తున్న ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన గడ్డపారలు తట్టలు బిందెలు టెంటు మెడికల్ కిట్టు ఇవ్వడం లేదని అన్నారు. స్మశాన స్థలాలలో ఉన్న కంపచెట్లను ఉపాధి కూలీలతో శుభ్రం చేయించాలని అన్నారు. ఇండ్లు , ఇండ్ల స్థలాలు లేక ఒకే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు జీవిస్తున్నారని, అలాంటి కుటుంబాలకు ఇంటి నిర్మాణంకు ప్రభుత్వం ఇస్తామన్నా ఐదు లక్షలు తక్షణమే చెల్లించాలని కోరారు. గ్రామాలలో అంతర్గత రోడ్లు, మురికి కాలువలు లేవని అన్నారు. భూమి పంచాలని, కూలి పెంచాలని చేస్తున్న పోరాటంలో ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మండలంలోని గ్రామాలలో నెలకొన్న ఉపాధి కూలీల సమస్యలను ఎంపీడీవో తక్షణమే పరిష్కరించాలని, లేనిచో కూలీలను సమీకరించి ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, నరసింహ, కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

- న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి గంటకవితాదేవి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాల యంలో సోమవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని, సభలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదగాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఆర్థిక స్వావలంబన కలిగి ఉండాలని, పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే అవకాశాలను పథకాలను సద్వినియోపరుచుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సాధికారత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆర్థికంగా బలపడాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నర్సింగరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంగీత తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌లు జవాబుదారీగా పనిచేయాలి

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలకు పోలీస్ అధికారులు, సిబ్బంది జవాబుదారీగా ఉంటూ బాధ్యతతో పనిచేయాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశి ంచారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 10 మంది అర్జీ దారుల నుంచి డీఎస్పీ మొగిలయ్య, గద్వాల్ ,అలంపూర్, శాంతినగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. అనం తరం ఎస్పీ మాట్లా డుతూ ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణ మే స్పందించి, జవాబు దారీ గా ఉంటూ న్యాయం జరి గేలా చేసిన పుడే పోలీ సు లపై నమ్మకం కలుగు తుం దని అన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్ లో పొందు పరుస్తూ నిత్యం పర్య వేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ఆశా వర్కర్ల యూనియన్..
మండల అధ్యక్షురాలు కాంతమ్మ హౌస్ అరెస్ట్



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్వారం గ్రామంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు కాంత మ్మను మల్దకల్ పోలీసులు ముంద స్తుగా హౌస్ అరెస్టు చేశారు. ముందస్తుగా కాంతమ్మను ఆది వారం అరెస్టు చేసి మల్దకల్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే మల్దకల్ ఎస్సై నందీకర్ సూచనల మేరకు.. ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ పోలీ సులకు సహకరించాలని చెప్పడంతో, ఆశా వర్కర్ల మండల యూనియన్ అధ్యక్షురాలు కాంతమ్మ హైదరాబాద్ చలో కోటి కమిషనర్ రేట్ కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా తన ఇంటిలోనే ఉన్నారు. మళ్లీ సోమవారం ఉదయం మల్దకల్ ఎస్ఐ నందీకర్ సూచనల మేరకు.. పోలీస్ సిబ్బంది బిజ్వారం గ్రామానికి చేరుకొని కాంతమ్మ ఇంటికి వెళ్లి పలు సూచనలు చేస్తూ పోలీ సులకు సహకరించాలని అన్నారు.